BHARATH SAMACHAR DIGITAL

14, జనవరి 2026, బుధవారం | భారత్ సమాచార్

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా చార్ల మణిదీప్




**భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా**: నర్సాపూర్ నియోజకవర్గ హత్నూర మండలం లింగాపూర్ గ్రామ సర్పంచ్ చార్ల మణిదీప్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లింగాపూర్ గ్రామస్తులు మణిదీప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచుల ఫోరం హత్నూర మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని చార్ల మణిదీప్ పేర్కొన్నారు. చార్ల మణిదీప్‌ను కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంఛార్జ్ ఆవుల రాజిరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.